
**ఊదుముకు తేనె లాంటిది యువతకు సెక్స్. అందుకే కాబోలు మన సంస్కృతి యువతకు 'తేనెల్ని' అందుబాటులో ఉంచలేదు. కానీ, మారే కాలపు అవసరాలు 'సాకరిన్'ని సప్లయి చేస్తున్నాయి. అసలు తేనె రుచి తెలియని యువత ఇదే 'తేనె' కాబోలు అనుకుంటున్నది. 'సాకరిన్' ఏదో, 'పట్టుతేనె' ఏదో తెలియ గలిగితేనే యువత 'సాకరిన్'ని త్యజించేది, అప్పుడే తేనె విలువ హెచ్చేదీను. అప్పటిదాకా ఈ కఱవు కఱవే! ఈ పరుగు పరుగే!**

# బాతు - బంగారుగుడ్డు

కె.వి.యల్. నరసింహారావు



లీలా మహల్ అంటే ప్రభాకరానికి చాలా ఇష్టం. ఎంత కష్టం కలిగించే సినిమా ఉన్నా, పది రోజులకో సారి ఆ హాలుకే దారి తీస్తాయి అతని కాళ్ళు. కారణం—ఆ థియేటరులో ఉన్న 'ప్లెజంట్‌నెస్ అండ్ నీట్‌నెస్' అంటాడు తన మిత్రులతో. టిక్కెట్టు ఫస్టుక్లాసులో పై నుంచి నాలుగవ వరసలో మూల కుర్చీలో కాళ్ళు చాపుకుని మరీ కూర్చుని పక్కనే ఉన్న ఏర్ కండిషనర్ లోంచి వచ్చే 'ఇంటిమేట్' పరిమళాలు పీలుస్తూ, ఇష్టమైన అమ్మాయి గూర్చి తలపులో తెలరేగే ఊహలకో రూపం కలిగించే ప్రయత్నం చేస్తుంటాడు అతను.

యథాప్రకారం తన కిష్టమైన సీటులో కూర్చుని అస్పష్టమైన తన ప్రేమ భావానికి స్పష్టత కలిగించే ప్రయత్నంలో ఉన్న అతని ఊహలకు ఆటంకం కలిగించిందో కంఠం "ఎక్స్‌క్యూజ్ మీ" అంటూ.

ఊహా లోకం నుండి హాలులోకి వచ్చిన ప్రభాకరం 'ఏమిటి?' అన్నట్లు చూశా డతని వైపు.

"లేడీస్ ఉన్నారు. మీరు కాస్త ఇటు సర్దుకుంటారా?' నమ్రతగా అడిగినా, అతని మీద చాలా కోపం వచ్చింది ప్రభాకరానికి. పరప మధ్యలో కూర్చుంటే తన భార్య పతివ్రతకు భంగమా! ఛీ! భార్యను గౌరవించలేని బడుద్ధాయి. టీవీ చూస్తే ఏదో పెద్ద ఉద్యోగస్థుడి లాగే ఉన్నాడు. షోలకు తీసుకెళ్ళాక పోరాదూ. పవిత్రంగా స్త్రీ జనావళి మధ్య కూర్చో బెట్టేవాడు.

వెంటనే లేవని ప్రభాకరం అసభ్యతకు చిటపటా జనం అసహనం వెలిబుచ్చారు చూపుల్లో. ఆ చూపుల్లో అసభ్యతకు తట్టుకోలేని పిరికితనం అతన్ని సీట్లోంచి లేపేసింది.

* * *

'పబ్లిక్ రిలేషన్స్' నుండి విముక్తి పొంది ప్రభాకరం బస్సు స్టాండుకు చేరేటప్పటికి, సాధ్యమైనంత ఆలస్యం అవనే అయింది. జనం కిటకిట లాడుతున్నారు. సూపర్ ఎక్స్‌ప్రెస్‌లో 'నో స్టాండింగ్ రూల్సు ఒప్పవు' అని గదిమేస్తున్నాడని అప్పటికే కండక్టరు. ఉపకారం ఉన్న మనస్సుకు 'పూర్ణ తిరిగే వృత్తి అనుభవం' పూర్తిగా భుజం తట్టి, పక్కనే పాన్ షాపు ముందున్న డ్రైవరు పెద్దకు దోవ చూపించింది. ప్రభాకరం డ్రైవర్ని చూసి, "రౌతన్నా మనిద్దరిదీ ఒకే జాతి—ఇద్దరి వృత్తీ ప్రయాణాలను గూర్చే" అన్న పలకరింపు నవ్వు నవ్వాడు చేతిలో సేల్స్ బగ్ చూపిస్తూ. 'మనిద్దరిదీ ఒకటే ప్రొఫెషన్' అన్న రిక్షా పుల్లర్ని పైలట్ ఆఫీసరు చూసినట్లు చూశాడు డ్రైవరు. ఆ తరవాత వారి చూపులు పాన్ షాపు లోని 'మెన్ ఆఫ్ యాక్షన్ ఫర్ సిటిజన్ ఫాక్షన్' అన్న కేలండర్ని చూస్తూ ఆగిపోయాయి. ప్రభాకరానికి 'ఇంగ్లీషు తెలుసు' కానీ కంపెనీ వాడు ఈ ఇంగ్లీషు టిక్కెట్టుకు 'పే' చెయ్యడ'ని గుర్తు చేశాడు జేబుగాడు. ఇంతలో పాకెట్ కింద గుండెగాడు గుసగుస లాడాడు. 'ఈ బస్సు తప్పితే, మరి తెల్లారే దాకా బస్సు లేదు. నీ ఇష్టం. హోటలు రూమ్ అద్దె గుర్తు తెచ్చుకో' అని—గుండె పోటు గుడ్డ పాటు సిద్ధించుకుని బయటకు రావడంతో "రిక్షావాడా ఒక డ్రైవరే" అన్న వార్కింగ్ స్పిరిట్ భావానికి ముగ్ధు డయ్యాడు పైలట్ ఆఫీసర్.

సైంధవుడి లాంటి కండక్టర్ని అధిగమించి బస్సులోకి చేరలేక హతాశులైన విత్తాశయుల్ని చూసి నవ్వుకుంటూ డ్రైవర్‌గారు తన 'స్పెషల్ డోర్' లోంచి ఎక్కించారు ప్రభాకరాన్ని. పద్మ వ్యూహానికి పక్క డోరు కనిపెట్టలేకపోయిన పాండవ యోధుల్లాగా నిలబడి పోయారు బస్సు కింది జనం. వారిలో భీముళ్ళు బలంగా నోరు పారేసుకున్నారు. సహదేవుళ్ళు చిద్విలాసంగా నవ్వుకున్నారు. ధర్మరాజులు స్పందించారు. పక్క డోరు లోంచి ప్రవేశించిన ప్రభాకరాన్ని చూసి సైంధవుడు ఉలిక్కి పడలేదు. సంతోషమూ వెలిబుచ్చ లేదు. బస్సంతా కలియ జూసి ఆఖరు సీటు వారిని సర్దుకుని, బాబుగారికి 'బస' ఇమ్మని హుకుం జారీ చేశాడు.

ఆఖరి సీటు ఆరుగురికి కేటాయించబడింది. ఆరుగురుగా అకుపైడ్. వారిలో ముగ్గురు మగ కాలం ఎండా కాలం. సంస్కృతి మగ ఆధిక్యం—మస్తుగా ఉన్నది కనక, మగవాళ్ళు కిటికీల పక్కనే సర్దుకున్నారు ఇద్దరొక వైపు, ఒకరొక వైపు. మధ్యలో ముదితలు ముగ్గురూ ప్రౌఢలే. తటపటాయిస్తూ నిలుచున్నాడు ప్రభాకరం ఎక్కడ ఇరకాలా అని. ఇంతలో కండక్టరు గారి ఆధ్వర్యంలో ఒంటరి కిటికీకీ ఆడ సుంకరా మధ్య ఇరుక్కున్నాడు.

బస్సు బయలు దేరింది. చల్లని గాలి తగలడం ఆరంభించింది. తిరిగి తిరిగి ఉన్న శరీరం విశ్రాంతిని కోరుతూంది ఆ గాలికి. బస్సు నగరం శివార్లు దాటగానే లైట్లు ఆరిపోయాయి. కిటికీ లోంచి మసక వెన్నెల తొంగి చూస్తూంది. గాజు కిటికీకి అవలగా

ప్రకృతి పరిగెడుతూంది. పరిగెడుతూ, పరిగెడుతూ ప్రభాకరం పరిధికి అందకుండా పారిపోతూంది. ప్రభాకరంలోని భావుకుడు బయటికొచ్చాడు. కిటికీలోంచి తొంగి చూశాడు. నిర్మలమైన ఆకాశంలో వాహ్యాళి కేతించిన గంధర్వ కన్నెల్లాంటి మేఘాలు, మల్లెల్లోని స్వచ్ఛతనూ, గులాబీల్లోని స్నిగ్ధతనూ ప్రోవు చేసుకున్న ఆ కన్నెల వెనక పరిగెత్తి, పరిగెత్తి అలిసి ఆమె నడుం చుట్టూ చేయి వేసి, ఆమె ఒడిలో సేద తీరాలని, అతని మనస్సు ఆఘ మేఘాల మీద పరిగెడుతూంది.

పరవశిస్తున్న ప్రభాకరాన్ని "కీచు"గా పలకరించాడు పక్క ప్రయాణికుడు. పాప మా అర్భకుడు కిటికీ గట్టితనానికీ, డైరెక్టుగా ప్రభాకరం బరువు, ఇండైరెక్టుగా ప్రభాకరం పక్కామె బరువుకూ మధ్య నలిగి పోతున్నాడు. 'సారీ' చెప్పి సర్దుకుని కూర్చున్నాడు ప్రభాకరం. అతని పక్క యువతి పూర్తిగా అతనిపై వాలి నిద్రిస్తూంది.

"ఈ దేశంలో అతివకు 'పరాయి కాన్షస్‌నెస్' అమితం. సంప్రదాయం అణువణువునా, కణకణానా దిమ్మిసా కొట్టిన 'భావం' అది. అందుకే వారు అత్తిపత్తి ఆకులా ముడుచుకు పోయుంటారు సర్వదా. ప్రయాణాల్లో సైతం పరాయి మగవాడికి తగలకుండా జాగ్రత్తలు తీసుకుంటారు, సరిహద్దుల్లో భద్రతా దళాలు వ్యవహరించినట్లు. మరి అంత బలీయమైన భావాన్ని మరిచి తన మీద వాలిపోతూంది అంటే, పాపం! ఎంతగా అలిసి పోయిందో. . ." అనిపించింది. అందుకే ఆమెకు నిద్రా భంగం కలిగించే యత్నం విరమించుకున్నాడు.

ఎక్స్‌ప్రెస్ బస్సు. ఆఖరి సీటు. ఆంధ్రా రోడ్లు. కుదుపులు అతి సామాన్యం. కుదుపు కుదుపుకూ ఆమె కదులుతూంది. ప్రతి కుదుపుకూ తన భుజంపై 'రెస్ట్' అయిన తల కదిలి వాలిపోతూంది. ప్రభాకరం పరిస్థితి గమనించాడు. కుడి చేత్తో ముందు సీటుపైనున్న ఇనప కడ్డీని పట్టుకున్నాడు. ఇప్పుడామె తల భుజం నుండి జారినా తన చేయి ఆధారం కల్పిస్తూంది. స్వీడన్ బాలుడు సముద్రపు గోడకున్న కన్నంలో వేలుంచి నంతగా సంతోషించాడు. తన త్యాగానికి తనలో తనే అభినందించుకున్నాడు. ఇంతలో ఒక పెద్ద కుదుపు—ఆమె తల జారి వంగిన అతని మోచేతిలో వాలి, మరింత స్థిరత్వాన్ని అందించుకుంది.

ప్రభాకరం అలాగే వెనక్కు వాలాడు. మరి కొంత సేపటికి బస్సు ఒక స్టేజీలో ఆగింది. లైట్లు వెలిగాయి. ఆమెకు నిద్రా భంగం అయింది. లేచి సర్దుకుంది. కూర్చుంది. ప్రభాకరంకూడా సర్దుకున్నాడు. బస్సు కదిలింది. ప్రభాకరం ఆమెకు చెయ్యి 'ఆఫర్' చేశాడు. ఆమె తన తలను అతని మోచేతిపై పెట్టుకుంది. "ఆమె నిద్రలో తెలియక తనపై వాలలేదా? నిద్రలో తెలియక వాలి ఉంటే మరలా ఇప్పుడు తను ఆఫర్ చెయ్యగానే తలను చేతి మీద ఉంచుకుందే. . ." ప్రభాకరంలో ఆలోచనలు ఆరంభమయ్యాయి. ఆలోచనలకు ఆజ్యం పోస్తున్నాయామె కదలికలు. . . ఆమె తన గడ్డంతో ప్రభాకరం చేతి మీద బలంగా, మృదువుగా, మెత్తగా నిమురుతూంది. ఆమె ముఖం మెల్లి మెల్లిగా వేడెక్కుతున్నట్లుంది. ఆమె లోని 'కంపనలు' మెల్లిగా ఆమె పెదవులకు పాకాయి. ఆ పెదవుల కంపనలు ప్రభాకరం చేతిపై 'ప్రకంపనలు' లేపాయి. ఆ ప్రకంపనలు అతని గుండెను మరెంతో 'రిసొనెన్సు'తో కంపించాయి. అతని గుండె కదలికలు మెదడులో ఎన్నో 'ప్రతిధ్వనుల్ని' పలికించాయి.

ప్రభాకరం మెదడులో మథన ఆరంభమయింది. "ఆమె కావాలనే అలా చేస్తూందా! లేక నిద్రిస్తున్న 'హయ్యర్ ఇంటలెక్చువల్ సెంటర్స్'లోని సబ్‌కాన్షస్ ఆలోచనలకు ప్రతిబింబమా ఈ ప్రవర్తన!? నో! కావాలని చేస్తుండి ఉండక పోవచ్చు. స్త్రీ సంప్రదాయ మాధురి. ఆమె మెదడుకు ఈ రకపు ఆలోచనలే 'ఫీడ్' అవవు. తెలియని వ్యూహాలు అల్లరి పెట్టే అవకాశమే లేదు. బహుశా యాదృచ్ఛికం అయి ఉండవచ్చు." హవెవర్, ప్రభాకరంలోని మనిషికి, మృగానికీ మధ్య సంకుల సమరం ఆరంభమయింది.

మృగం బలంగా ఉన్న సమయంలో అతని చేయి ఆమె తొడపై పడింది. ఆమెలోని 'రెస్పాన్సు' అతని చేతికి వేగాన్ని, వడిని అందించింది. కాని, ఇంతలో ప్రభాకరం 'పెద్దమెదడు' భగ్గుమంది. "ఒరేయ్! సంప్రదాయం అనూ, మూఢత్వం అనూ. ఏదైనా అను. ఈ దేశంలో ఏ ఆడదీ మగాడ్ని నమ్మదు. ఎంత చదువుకున్నా, ఎంత అభ్యుదయ భావాలున్నా ఆడది అంటేనే అనుమానాల నిలయం. జీలకర్రా బెల్లం నెత్తిమీద ఉంచి, తాళి కట్టే లోపల మధ్య సమయంలో కూడా ఆడది మగాడ్ని నమ్మదు. మరింక, సినిమా హాల్లోనూ, బస్సుల్లోనూ పరాయి మగవాడి ప్రక్కన కూర్చుందుకు ఇష్టపడనే పడదు. ప్రస్తుతం మరో గతిలేకనో, లేక గ్రహాలు గతులు తప్పో ఈమె నీ ప్రక్కన కూర్చుంది. ఇలాంటి వారితో సభ్యతగా మెలిగితే తప్ప, ఇలాంటి అవకాశాల్లో స్త్రీనికి మన మీద నమ్మకం కలిగిస్తే తప్ప — వారికి మగజాతిపై ఉన్న అనుమానం నశించదు. మన సభ్యతా సంస్కారాల పైన గౌరవం పుట్టదు— అందువల్ల, ఈ ఛైముని ఎక్స్‌ప్లాయిట్ చెయ్యకు అని.

ఇంతలో అతని చిన్న మెదడు అందుకున్నది "గురూ! ఈ పెద్ద మెదడుది అంతా థియరీ. ఆదర్శాలు వల్లించడమేగాని, ఎడ్మినిస్ట్రేషన్ తెలియదు. నరుడికి నారాయణుడిలా ఏదో నాలాంటి వాడిని ఆసరాగా ఉంచుకుని వెలిగిపోతున్నాడు తప్పితే, ప్రాక్టికల్ నాలెడ్జి నిల్. ఒరేయ్! అబ్బాయ్! పెద్దాయన చెప్పినట్లు ఈ దేశంలో ఆడది అనుమానాల పుట్ట. నో డవుట్ ఫర్ ఇట్. దీనికితోడు ఆడది గొప్ప కిలాడి.

## విద్యుత్ ఖడ్గాలు

-డా॥ సి. నారాయణరెడ్డి

కనురెప్పల కటకటాలను తెంచుకుని
కాపలా చూపులను తప్పించుకుని
పారిపోయి వచ్చిన కన్నీళ్ళు
జారుడు బండల్లాంటి చెక్కిళ్ళమీద
జారిపడుతూ వుంటే—
చీకిరిపొదలాంటి రొమ్ముమీద
చిరునామాలు కోల్పోతూ వుంటే—
మళ్ళించాను వాటిని వెనక్కి
మళ్ళీ హృదయ శిఖరాల పైకి
అవి దూకుతున్నాయి అప్పటినుంచి
అరికాళ్ళ కంటిన మెరుపు మంటలతో
ఆగ్రహాన్ని సూత్రీకరించుకున్న
ఉగ్రతాండవ ముద్రలతో
ఇప్పుడు ఆ కన్నీళ్ళకు
ఏ ఖైదూ లేదు
విముక్తిని ప్రసరించే
విద్యుత్ ఖడ్గాలవి. ★



నిలగంటావా! ... మగాడి లాగానే, ఆడది కూడా ఈ దేశంలో సెక్స్ స్టార్వేడ్. కాకుంటే, తన వీక్‌నెస్ బయట పడకుండా జాగ్రత్త పడటానికి, మగాడ్ని తనచుట్టూ కుక్కలా తిప్పుకోవడానికే ఈ సంప్రదాయం అనే కవచాన్ని కప్పుకుంటోంది. ఎలాగంటావా?! ... పెళ్ళి అయిన ఆమె పతివ్రత వేషం వేస్తే మొగుడు మురిసిపోతాడు. పెళ్ళికాని పిల్ల సంప్రదాయపు వేషమేస్తే, 'సంసార పక్షపు పిల్ల' అని పెళ్ళి చేసుకోబోయేవాడు మురిసిపోతాడు. అందుకే ఆడది కిలాడి. అందుకే సిన్సియర్‌గా ఉమన్స్ లిబ్' అంటంలేదీ ఆడది. మరో విషయం—ఆడదానికి పెద్ద మెదడు లేదు. అంటే ఉన్న రెండూ 'చిన్న మెదళ్ళే' అనగా 'ప్రాక్టికల్ మైండు' రెండు. ప్రస్తుతం నీ ప్రక్కనున్నామెకు ఇలాంటి అవకాశం మరి రాక పోవచ్చు. మరో సీటో లేక స్వంత మగాడి ప్రక్కన కూర్చునే అవకాశమో ఉంటే నీ ప్రక్కన కూర్చునేదే నంటావా?! తనకు నిజంగా కూర్చోవాలని ఉన్నా, మగాడ్ని వెర్రెత్తించెయ్యడానికి సంప్రదాయం అంటూ ఫోజు కొట్టేస్తుంది. మొగుడ్ని ముగ్గు బుట్టలోనో, వానిటి బ్యాగులోనో కూర్చోబెట్టుకుంటుంది. కానీ, ఇప్పుడు అవకాశాలన్నీ కలిసి వచ్చాయి. అందుకే విజృంభిస్తోంది. మరి నీ ఇష్టం. మరో పాయింటు ఒక వేళ నీ గొప్ప 'పెద్ద' మనస్సును అపార్థం చేసుకుందనుకో—మరి నీ గతేమిటి? నీ ఈగో ఏమిటి?— పిచ్చిగా మాట్లాడితే నీ మగతనమేమిటి?!"

ప్రభాకరం చిన్న మెదడు ఉపన్యాసానికి ఆశ్చర్యపడిపోయాడు. ఆశ్చర్యంలోనే 'ఒ. కే. బాస్' అనేసుకున్నాడు.

'పెద్ద మెదడు' పెద్దరికం నిలుపుకోడానికి ఆఖరి ప్రయత్నం చేశాడు— "ఒరేయ్! కుర్రగాడిదా యాథాలాపపు వ్యవహారాన్ని శ్రుతి మించనివ్వకు. ఆమె కదలికలు సుషుప్తి పులకింతలు కావచ్చు. నీ స్పర్శకు ఆమె తన 'కల' లోంచి 'ఇల'లోకి వచ్చి, గోలచేస్తే — నీ గతేమిటి?— అసలు గోలే చెయ్యక్కర్లేదు. సీటులోంచి లేచి మరి కూర్చో కుండా నుంచో నుంటే చాలదా! — డిగ్నిటీనిప్పు హించెయ్యగల రీజనాలు—ఆ కారణంగా నిన్ను బస్సు ఎక్కించుకున్న కండక్టరే కీళ్ళు విరిచేయచ్చు. ఎక్కించిన డ్రైవరే నడ్డి విరిచెయ్యచ్చు. పెద్దవాడ్ని చెప్పాల్సింది చెప్పానుమరి నీ ఖర్మ" అని బెదిరించాడు.

చిన్న మెదడు డిఫెన్సు లాయరు లాగా తగులుకున్నాడు. "గురూ! పెద్దాయన భయపడినట్లు ఆమె ప్రవర్తించదు. కారణం ఆమె వయసు పెద్దాయన వయసులో సగానికి సగం. తరాల అంతరాలు ఆయనకు అర్థం కావు. పైగా, ఒక వేళ ఆమెకు మానసికంగా అంతే వయసైనా — ఫర్లేదు. కాలం మారుతోంది. జనాభా సమస్య ఆకలి సమస్యను అధిగమిస్తున్న ఈ రోజుల్లో బజార్లు నడ్వాకా, బస్సు ఎక్కాకా — ఆరుగురి సీట్లో ఏడుగురు ఇరుక్కున్నాకా — చేతికి చెయ్యి తగలక మానదు. భుజానికి భుజం రాసుకోక మానదు. కాలువిగాడ కాలు పడకా మానదు. అయినా, ఇప్పుడేమిగా 'చెంపకు చెంప రాసుకోవటం లేదే! పెదవికి పెదవి పూసుకోటం లేదే!' ఇంతమాత్రం ప్రాక్టికల్ ఎస్కేప్ పెద్దాయనికి తెలీదు. కొట్టడానికి బస్సంతా పెద్దాయన లేం లేరు. మెజారిటీ మధ్య వయస్కులే. పైగా మధ్య తరహా లాగానే ఉన్నారు. కండక్టరగా, డ్రైవరగా ఇద్దరగా కూడా కుర్ర కుంకల్లాగే ఉన్నారు. అందువల్ల వీరంతా నవజీవన బృందావన నిర్మాతలు. కానియ్! ఆ బృందావనానికి నీ వాటా చెట్టు నాటు. ఇక చూడు ఆమె నీ వనిలో 'అవన్ని'లా ప్రవేశించి 'పూవని'ని అందివ్వకపోతే ఆఫ్‌కోర్స్ మరే తుఫానూ ఆడ్డక పోతే!"

ఉవ్వెత్తి లేస్తున్న కోరికల కెరటాలకు చిన్న మెదడుగారి వూపు ప్రభాకరం చేతులకు క్రొత్త తనాపును, కొంగ్రొత్త శక్తిని సమకూర్చాయి. దాంతో వెనుబడటు చూసుకుని ఆమె ఒంటిపై లతని చేతులు వీణపై నిపుణుడైన వైణికుడి వ్రేళ్ళ లాగా కదులుతున్నాయి. పయ్యెద ప్రక్కకు జరిగింది. ప్రభాకరం కరములు సహార్య కిరణాలు నోచుకోని అదృష్టాన్ని అందుకుంటున్నాయి.

కాని, ఇంతలో చటుక్కున సర్దుకుంది ఆమె. తన జాకెట్ హుక్స్ మధ్య ఇరుక్కున్న లతని చేతిని విడిపించింది. ప్రభాకరం లోని భయం అప్రయత్నంగా ఆమె తొడ మీద చేతిని కూడా తొలగించింది. ఆ భయాన్ని గమనించిన ఆమె పెదాలు విడీవిడనట్లు విచ్చుకున్నాయి. కాని ఆమె నవ్వు ఆ మసక చీకట్లో కలిసిపోయింది.

*   *   *

బస్సు దిగి బస చేరిన ఆ లలిత 'మెదళ్ళు' రెండూ మున్నుచ్చటించి తేల్చిన సారాంశం—

"ఛీ! ఎప్పుడూ పరాయి మగాడి ప్రక్కన కూర్చోకూడదు బాబూ! అంతా లతి లిమిట్సులో ఎంజాయ్ చెయ్యడం అసలు తెలియదు. అంతా. బతు—బంగారు గుడ్డు' బాపతు."

*   *   *

మరో సంవత్సరానికి ప్రభాకరానికి ప్రమోషన్ వచ్చింది. వూళ్ళు తిరిగే పని తగ్గిందికాని, వూర్లో తిరిగే పని హెచ్చింది, పెళ్ళి కావడంతో. పెళ్ళి అయినాక మొదటి సారి 'లీలామహల్'కి తీసుకెళ్ళాడు భార్యను. యథాప్రకారం 'కార్నర్ సీటు'లో కూర్చున్నాడు. కాని, ఆ ఆనందం ఎంతో సేపు అనుభవించకుండానే సీటున్న మారాల్సి వచ్చింది 'పరాయిమగాళ్ళు' అంటూ పెళ్ళాం పోరు పెట్టడంతో.

సీటు మారినాక ప్రభాకరం కళ్ళలోకి చిలిపిగా చూసి, 'ఇటువంటే, నాకు చాలా ప్రెజెస్' అంటూ కిసుక్కున నవ్వింది.

ప్రభాకరానికి పెళ్ళాం మీద ప్రేమ అవధు లేకుండా పెరిగిపోయింది.

దాంతో, సినిమా మధ్యలో అతని చెయ్యి గట్టిగా గిచ్చబడింది.

ప్రభాకరం ఉలికిపాటుకు ప్రతిగా, ఆమె పెదవులు విచ్చుకున్నాయి. కాని, ఆమె నవ్వు ఆ మసక చీకట్లో కలిసిపోయింది.

*   *   *

ఇంటికి చేరాక ప్రభాకరం భార్య గారి రెండు మెదళ్ళు ముచ్చటించుకున్న ముచ్చట సారాంశం—

"ఛీ! ఏం మగాళ్ళు బాబా! అంతా లతి.లిమిట్సులో ఎంజాయి చెయ్యడం తెలీదు. అంతా 'బతు—బంగారుగుడ్డు' బాపతు." ★

# కీర్తి దీపం

గర్భగోళపు చీకటి వలయాలు దాటి
వెలుగు వూపిరి పోసుకొని
ఆదిపర్వ సుపర్వ కర్పూర హారతి నంది
విశ్వ సభా ప్రవేశం చేసి—
రంగులు పెనవేసిన రక్త బంధాలలో
మాట్లాడే బొమ్మలు చూసి—
చిలికిన పెరుగులాంటి
చిరునవ్వుల వెన్నెలతో
నలుగుర్నీ కవ్విస్తూ—
'ఛీ! ఛీ!' కొడుతున్నా 'జే జే' అర్పిస్తూ—
ఎన్నాళ్ళుంటావు? లే! రా!!
బాధాగ్ని కీలారణ్య పర్వం అదిగో!
అనుభవాల ఆస్తిని అస్త్రాలుగా సంపాదించు!
విరాటపర్వ విరాట్పురుషోపాసనలో
నీ మనసు బృహన్నలయినా
స్త్రీ పర్వం అడ్డురానంత వరకు
ధీమాగా నర్తించు! ప్రవర్తించు!
ధర్మంలో విజయుడవై
నరత్వం వదలి దివ్యుడవై
స్వర్గారోహణలో
యువతరం పరీక్షిత్తుకి
భావ సామ్రాజ్యం కైవసం చేసి
భరత జ్వాలల చీకటిని
భస్మీపటలం చెయ్యి!
అందుకు—
జనన మరణ రహస్య స్తంభాలకు
కట్టిన బ్రతుకు నంతెనపై నిలిచి
అటు, ఇటు చూడు!
ఆ చూపుతోనే
నింగీ, నేలా కలుపు!
నీ కీర్తి దీపాన్ని—నీ జ్ఞాన రూపాన్ని
భవితవ్యపు గర్భగోళంలో నిలుపు!

—ఆచార్య తిరుమల

పొగడ్తలే వినడానికి అలవాటు పడవాడు ఎవరూ పొగిడేవాడు లేనప్పుడు తనను తనే పొగుడుకుంటాడు. అలా పొగడ్తలకు పొంగిపోయే వాడికి సిగ్గు, లజ్జ, అభిమానం ఉండవు.

—జాన్సన్